క్లుప్తంగా

జగనన్న కాలనీలో రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమారెడ్డి

బల్లికురవ: ప్రభుత్వం జగనన్న కాలనీ లేఅవుట్లలో లబ్ధిదారులకు అందజేసిన నివేశన స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లను సచివాయల ద్వారా పూర్తి చేయాలని ఎంపీడీవో వై హనుమారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక పరిషత్ కార్యాలయంలోని 20 సచివాలయలోని సెక్రటరీలు, ఇంజినీరింగ్ డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండలంలో కులగణన 84.5 శాతం పూర్తయిందని ఈవోఆర్డీ దాసరి సుమతి తెలిపారు. ఆదివారంలోపు నూరు శాతం పూర్తి చేయాలని వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఎంపీడీవో ఆదేశించారు.

స్కూల్ కమిటీ మాజీ చైర్మన్‌కు వైవీ నివాళులు


శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న భద్రారెడ్డి

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన గోలి శ్రీనివాసరావు (స్కూల్ కమిటీ మాజీ చైర్మన్) మృతదేహానికి ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీభద్రారెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. వైవీ వెంట ఏఎంసీ వైస్ మాజీ చైర్మన్ వై.రత్నారెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

హనిమిరెడ్డిని కలిసిన ఎంపీడీవో


చిన హనిమిరెడ్డిని కలసి పుష్పగుచ్ఛాన్ని అందచేస్తున్న ఎంపీడీవో సమతవాణి

మేదరమెట్ల: కొరిశపాడు మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన కే.సమతవాణి శుక్రవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందచేశారు. ఎంపీడీవో వెంట అనమనమూరు సర్పంచ్ జంపు హరిబాబు, ఈవో కనకదుర్గ తదితరులు ఉన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చీరాల రూరల్: ఇంటర్నేషనల్ వాకర్స్ ఎస్ఆర్ అండ్‌పీఎం చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు ఎండో లైఫ్ హాస్పిటల్, కొనాక్ డయాగ్నోస్టిక్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్‌లు శుక్రవారం తెలిపారు. ఉదయం 7:30 గంటల నుంచి 10:30 గంటల వరకు ఉచిత డయాబెటిస్, బీపీ పరీక్షలు చేస్తారని చెప్పారు. డయాబెటిస్ ఉన్నవారికి అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

చీరాల రూరల్: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ ప్రధాన కార్యదర్శి అలీం బాబు, నీలం శామ్యూల్ మోజెస్ అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఢిల్లీలో ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు కోసం చేస్తున్న దీక్షకు మద్దతుగా శుక్రవారం స్థానిక గడియార స్తంభం సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4న ఆర్యవైశ్యుల సమావేశం

పర్చూరు (చినగంజాం): ఆర్యవైశ్య సంఘ సర్వసభ్య సమావేశం ఈనెల 4 వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మామిడిపాక హరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యవైశ్య సోదరులు అందరూ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పోలిశెట్టి గురుబాబు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా

- పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా
- వైఎస్సార్ ఆసరా కింద నగదు బదిలీతో సంబరాలు
- సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు


డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న సమన్వయకర్త చిన హనిమిరెడ్డి (ఫైల్)

జే.పంగులూరు: అభివృద్ధి అంటే గ్రాఫిక్స్‌లో బిల్డింగులు చూపించడం కాదు. తమ అనుకూల పత్రికల్లో ఊదరగొట్టే మాటలు కాదు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యం. పేద ప్రజల ఉన్నతికి పాటుపడటమే అభివృద్ధి. విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి కార్యక్రమాలను పేద ప్రజలకు సకాలంలో సక్రమంగా అందించి ముందుకు నడిపిస్తోంది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావిస్తూ పాలనను ప్రతి ఇంటికి చేరుస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయి గూడుకట్టుకున్నాడు. అక్కచెల్లెమ్మలకు పొదుపు సంఘాల పేరిట ఉన్న రుణాలు మొత్తాన్ని నాలుగు దఫాల్లో నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తామని పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేశారు. ఈక్రమంలో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగో విడత సాయం మంగళవారం మహిళల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యింది. దీనితో నియోజకవర్గంలోని అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు, జే.పంగులూరు మండలల పొదుపు సంఘాల మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. మహిళ ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు మహిళలను ఏవిధంగా మోసం చేశారో మహిళలు మరో మారు గుర్తుపెట్టుకోవాలని నాయకులు అంటున్నారు. జగనన్న ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పొదుపు సంఘాలకు నాలుగు దఫాలుగా నియోజకవర్గంలోని 5 మండలాలకు రూ. 169 కోట్లు పొదుపు సంఘాల మహిళల ఖాతాలోకి జమయ్యాయి. ప్రతి ఒక్క పొదుపు మహిళ ఆర్థికంగా ముందుకు పోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. నాలుగో విడతలో 5 మండలాలకు కలిపి 5272 గ్రూపులకు 52745 మంది సభ్యులకు రూ. 42.25 కోట్లు డ్వాక్రా మహిళల పొదుపు ఖాతాలోకి చేరాయి. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా..

మండలం	గ్రూపులు	సభ్యులు	నగదు (రూ.కోట్లల్లో)
అద్దంకి	975	9753	6.52
బల్లికురవ	1097	10974	8.15
జే.పంగులూరు	982	9825	7.71
కొరిశపాడు	1071	10717	8.48
సంతమాగులూరు	1147	11476	11.36

మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు..



జగన్న ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. మహిళలకు జగనన్న ప్రభుత్వం కొండంత అండ. మహిళల అభ్యున్నతికి ఎప్పుడూ వైఎస్సార్ సీపీ కృషి చేస్తుంది. మహిళలకు పుట్టినిల్లు వైఎస్సార్ సీపీ.

– పానెం చిన హనిమిరెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త

మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు..



ప్రభుత్వం మహిళలకు ప్రవేశ పెడుతున్న పథకాలతో మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు. అందులో భాగంగా గత నాలుగు దఫాలుగా డ్వాక్రా మహిళలు అందుతున్న వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుంది. మండలంలో నాలుగో విడత కింద 982 గ్రూపులకుగాను రూ. 7.71 కోట్లు డ్వాక్రా మహిళల ఖాతాలోకి జమఅయ్యాయి.

– జ్యోతి ప్రసాద్‌బాబు, ఏపీఎం

జగనన్న మహిళలకు ఎంతో మేలు చేస్తున్నాడు..



ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ప్రభుత్వ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయి. మా గ్రూపులో నాలుగో విడత ఆసరా కింద రూ. 1,17,393 గ్రూపులకు జమకాబడ్డాయి. ఇంతేకాక నేను జగనన్న చేయూత, చేదోడు కింద ఎంతో లబ్ధిపొందాను. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మేము ఎంతో ఆర్థిక అభివృద్ధి చెందాం.

నూతలపాటి సుజాత, సుభాషిణి డ్వాక్రా గ్రూపు, బూదవాడ

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: మండలంలోని నాగులపాడు గ్రామానికి చెందిన వేమనగల నిర్మలకు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 40 వేల చెక్కును శుక్రవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు అవిశెన ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ వైద్యం అందించడమే లక్ష్యం


లబ్ధిదారులకు కళ్లజోళ్లు అందజేస్తున్న ఎంపీడీవో వరప్రసాద్


నూతలపాడులో మాట్లాడుతున్న వైద్యులు

చినగంజాం: ప్రతి ఇంటికి సంపూర్ణ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని ఎంపీడీఓ యూబీ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పెదగంజాం 1 సచివాలయంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీఓ అన్నారు. కార్యక్రమంలో 13 మందికి కళ్లజోళ్లు అందజేశారు. డాక్టర్‌లు ఎస్ విజయ భాస్కర్, పీ సాయిశ్రీచరణ్, సమీన, ఎస్ సుధాకర్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరంలో మొత్తం 423 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎస్ వేణు, సీహెచ్‌ఓ పీ ఝాన్సీరాణి, పీహెచ్ఎన్ ఎస్ బేబి,సూపర్ వైజర్ చిరంజీవి, ఉల్దారాణి, ఎంఎల్‌హెచ్‌పీలు మురళి, మహేష్, 104 సిబ్బంది పొదిలి రాఘవ, పంచాయతీ కార్యదర్శి ఎం భారతి, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పీ ప్రద్యుమ్నకుమార్ అన్నారు. మండలంలోని నూతలపాడు సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కృష్ణజ్యోతి, శ్వాసకోశ సంబంధ సమస్యలను డీ శ్రీనాథ్, కంటి వైద్యులు నాగరాజు, సాధారణ వ్యాధులు ఈ. సింధులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రామకృష్ణ, సర్పంచ్ కే చిన్నయ్య, ఉప ఎంపీపీ పాలేరు వీరయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన


పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పర్చూరు (చినగంజాం): ఐటీసీ బంగారు భవిష్యత్, సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో పర్చూరు మండల కార్యాలయంలో శుక్రవారం పారిశుద్ధ్య నిర్వాహణపై పంచాయతీలకు మండలస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెర్ప్ సంస్థ ఏపీసీ నారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన కలిగి ఉండాలని, చెత్త సంపద కేంద్రాల నిర్వాహణ, వ్యర్థాల సేకరణ, క్లాప్ మిత్రలు, జీతాలు, వినియోగం, రుసుము మొదలగు విషయాల్లో గ్రామ పారిశుద్ధ్య సంఘం, సర్పంచ్‌లకు పూర్తి అవగాహన కల్పించారు. వ్యర్థాలు గ్రామాలలో సేకరించక పోవడం వలన డెంగీ , టైఫాయిడ్ మొదలగు వ్యాధులు, వ్యర్థాలను తగులబెట్టడం వలన కాలుష్యం పెరిగి మానవులకు ప్రమాదంగా మారతాయన్నారు. ప్రతి చెత్త సేకరణ కేంద్రాల్లో తడి వ్యర్థాలను ఎరువుగా, పొడి వ్యర్థాలను రీసైక్లింగ్, రీ యూజ్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సీఓ ఎస్ బుజ్జి, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వలంటీర్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వీఓఏలు హాజరయ్యారు.

పోలీసుల అదుపులో జనసేన నాయకులు

చినగంజాం: ఇసుక అక్రమ రవాణా జరుగుతుందంటూ జనసేన నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇందులో భాగంగా జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు, తోట అశోక చక్రవర్తి, అడుసుమల్లి హరిబాబుతో పాటు సీపీఎం నాయకుడు జీ ప్రతాప్ కుమార్‌ను పోలీసులు శుక్రవారం అదుపులోనికి తీసుకొని, తహసీల్దార్ పీ పార్వతి సమక్షంలో బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కడవకుదురు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఇందులో పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల

బల్లికురవ: అద్దంకి మండలంలోని చినకొత్తపల్లి గ్రామంలో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటులో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు బల్లికురవ ఏఈ కే శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొప్పరపాడు, వెలమవారిపాలెం, సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు, సబ్‌స్టేషన్‌ల పరిధిలో సరఫరా ఉండదని వినియోగదారులు, పరిశ్రమల నిర్వాహకులు సహకరించాలని ఏఈ కోరారు.

హనిమిరెడ్డి సహకారంతో పాఠశాలలో బోరు


పాఠశాలలో వేస్తున్న బోరు

అద్దంకి రూరల్: అద్దంకి పసుమర్తి పాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చినహనిమిరెడ్డి సహకారంతో శుక్రవారం బోరు వేయించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధ కృష్ణమూర్తి పర్యవేక్షించారు.

విద్యావేత్త వైవీ రెడ్డి సేవలు మరువలేనివి


వైవీ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యర్రంవారిపాలెం, నూతలపాడు గ్రామస్తులు

పర్చూరు (చినగంజాం): ప్రముఖ విద్యావేత్త యర్రం వెంకటరెడ్డి 7వ వర్ధంతి వేడుకలను మండలంలోని నూతలపాడులో ఆశ్రయ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కారంచేడు మండలం యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణా రాష్ట్రంలో ఎన్నో కళాశాలల్లో అధ్యాపకుడు, ప్రిన్సిపాల్, ఆచార్యుడిగా విధులు నిర్వహించి వందలాది మంది పేద విద్యార్థులను తన సొంత నిధులతో ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు ఇతర ప్రయోజకులుగా తీర్చిదిద్దిన వైవీ రెడ్డి చిత్రపటానికి స్థానికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి శ్మశాన నిర్మాణంలో భాగస్వామిగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా వైవీ రెడ్డి భార్య శేషమాంబ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం కోదాడలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఆమె అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్ఎస్ రావు, వైవీ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీ నాగేశ్వరరావు, అధ్యాపకులు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచిపేరు


సీఐగా బాధ్యతలు చేపట్టిన ఏ.శివరామకృష్ణారెడ్డి, ఎస్సై శివయ్య, ఎస్సై పీ. నాగశివారెడ్డి, ఎస్సై శ్రీనివాసరావు


ఎంపీడీవో శోభారాణికి పుష్పగుచ్ఛాలు అందిస్తున్న సిబ్బంది

చీరాల టౌన్: విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని చీరాల నూతన ఎంపీడీవో శోభారాణి పేర్కొన్నారు. ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన శోభారాణికి శుక్రవారం కార్యాలయం ఏవో శ్రీనివాసరావు, ఈవోఆర్డీ మురళీబాపూజీ, పంచాయతీల సెక్రటరీలు, సచివాలయాల సెక్రటరీలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. సార్వత్రిక ఎన్నికల బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లా దాచేపల్లి నుంచి చీరాలకు ఎంపీడీవోగా కేటాయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి మాట్లాడారు.

అద్దంకి రూరల్ సీఐగా శివరామకృష్ణారెడ్డి..

మేదరమెట్ల: అద్దంకి రూరల్ సీఐగా ఏ.శివరామకృష్ణారెడ్డి నూతనంగా మేదరమెట్ల స్టేషన్‌లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కనిగిరి సర్కిల్ సీఐగా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన ఉమేష్ జిల్లా వీఆర్‌కు వెళ్లారు. కొరిశపాడు మండలం ఎస్ఐగా ఎం.శివయ్య బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో వీఆర్ నుంచి ఇక్కడకు వచ్చారు.

బల్లికురవ ఎస్సైగా నాగశివారెడ్డి..

బల్లికురవ: బల్లికురవ ఎస్సైగా పీ. నాగశివారెడ్డి బాధ్యతలు చేపట్టారు. కొరిశపాడు మండల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై వీ. వేమన చీరాల వన్ టౌన్‌కు బదిలీపై వెళ్లారు. ఏఎస్సైలు సీ. బాలకృష్ణ, బండి శ్రీనివాసరావు సిబ్బంది పాత ఎస్సైకి వీడ్కోలుతో కొత్త ఎస్సైకి స్వాగతం పలికారు.

చినగంజాం ఎస్సైగా శ్రీనివాసరావు..

చినగంజాం: చినగంజాం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎం శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో మార్టూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు. చినగంజాం ఎస్ఐగా పనిచేస్తున్న కే సురేష్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


కారంచేడులో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో సత్యన్నారాయణ


విద్యార్థులను అభినందిస్తున్న యద్దనపూడి ఎంఈవో

కారంచేడు: ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎంఈవో ఎంవీ సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రం కారంచేడు యజ్ఞశాలపేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రకాల రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం మరింత పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కుకింగ్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యద్దనపూడి: విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎంఈఓ సీహెచ్. గోపి అన్నారు. శుక్రవారం మండలంలోని సూరవరపుపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్యాలీగ్రఫీ (చేతిరాత) ఫ్యామిలీ గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మెదటి బహుమతులు సాధించిన బొల్లాపల్లి చరణ్‌తేజ్, వీ కీర్తి, నేలపాటి జెస్సీలను ఎంఈవో అభినందించారు. విద్యార్థుల చేతిరాతను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయురాలు శారదను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ వెంకటప్పయ్య, చైర్మన్ రాఘవ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు భవిష్యత్‌కు పునాది


హెచ్ఎంకు పుస్తకాలు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

వేటపాలెం: జాతి చరిత్రను సంస్కృతిని నిక్షిప్తం చేసి భవిష్యత్ తరాలకు అందజేసే విజ్ఞాన నిధులు గ్రంథాలయాలని ఎంఈవో పురుషోత్తం పేర్కొన్నారు. మండలంలో పాపాయిపాలెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఆర్ఐ అసోసియేషన్ వారి సహకారంతో రూ. 27 వేల విలువ చేసే వివిధ పుస్తకాలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల గ్రంథాలయాలు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంలో చక్కని పాత్ర పోషిస్తున్నాయన్నారు. చదవడం రాయడంలో వెనకబడి ఉన్న విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచడానికి గ్రంథాలయాలను విరివిగా వినియోగించే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఆర్ఐ, వాసవీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రాఘవేంద్రరావు మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు టి లక్ష్మీరమ, పులి సుమ, ఉపాధ్యాయులు శ్యామల, దేవీసుధ, బిల్కిస్ బాను, బంగారు నాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా కోటావారిపాలెం రోడ్డు



అభివృద్ధి పనులు జరుగుతున్న కొప్పరపాలెం-కోటావారిపాలెం రోడ్డు

- పదేళ్లుగా అభివృద్ధికి నోచని రోడ్డు
- సమన్వయకర్త చిన హనిమిరెడ్డి సహకారంతో పనులు

బల్లికురవ: గత ప్రభుత్వంలో పాలకులు పట్టించుకోకవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని కొప్పరపాలెం-కోటావారిపాలెం రోడ్డును చిల్లచెట్లు కమ్మి గోతులతో అధ్వానస్థితికి చేరింది. వాహనదారులు, ప్రజలు గత పది సంవత్సరాలుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో ప్రైవేటు పాఠశాలల బస్సులు, ఆటోలు మండల కేంద్రమైన బల్లికురవ చిలకలూరిపేట పట్టణాలకు బైకులపై నిత్యం వెళ్తుంటారు. గ్రానైట్ రవాణ లారీలు తిరుగుతుంటాయి. ఈ రోడ్డు పంచాయితీరాజ్ ఆధీనంలో ఉంది. అధ్వానస్థితికి చేరిన రోడ్డు విషయాన్ని ఇటీవల కోటావారిపాలెం, కొప్పరపాలెం గ్రామాల ప్రజలు అద్దంకి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన రోడ్డు అభివృద్ధి పనులు చేట్టాల్సిందిగా ఉప్పమాగులూరు గ్రామ నాయకుడు, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డికి సూచించారు. హనిమిరెడ్డి సహకారంతో నాలుగు రోజులుగా పొక్లెయిన్‌తో రోడ్డును కమ్మిన చిల్లచెట్లను తొలగించి గోతుల్లో గ్రావెల్స్ వేసి రోడ్డును చదును చేశారు. రాకపోకలకు ఇబ్బందులు తొలగించటం పట్ల వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి అభివృద్ధి పరిచినందుకు గ్రామాల ప్రజలు హనిమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పాపారావు కుటుంబ సభ్యులకు పరామర్శ


పాపారావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న రామనాథంబాబు

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు యజ్ఞశాలపేటకు చెందిన దగ్గుబాటి పాపారావు శుక్రవారం మృతిచెందారు. ఈవిషయాన్ని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథంబాబు కారంచేడుకు వచ్చి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి పాపారావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రావి రవీంద్రబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు జాగర్లమూడి శివరామ్‌ప్రసాద్, యద్దనపూడి హరిప్రసాద్, పంగులూరు శరత్, దొప్పలపూడి నాగయ్య, యంపరాల సుబ్బరాయుడు, పాదర్తి వెంకటరత్నం, తేళ్ల చింపిరమ్మ, నూతలపాటి జోనేష్, పేర్లి సుబ్బారావు, పులి రాజు, కే రాజేష్, మెగిలి నాగేశ్వరరావు, సుధాకర్, పిచ్చియ్యలు పాల్గొన్నారు.